సంపుటి: 3
సంచిక : 9
పుటలు : 52
రు. 20/-లు
తెనాలి

1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

నవంబరు 2017

## 'తాపీ'ది పాతపాళే, కొత్తపాళే.... నాది 'తాపీపాళే'...

– తాపీ ధర్మారావు పురస్కారాన్ని అందుకున్న 'సతీష్‌చందర్'










మౌనంలోని మాటలు

(సంచారి నాగోళ్ళ రామప్ప ఆత్మకథ)

ధారావాహిక



- తేటతెలుగు ఊటలు – తెలంగాణ మాటలు
- ఉత్తరాంధ్ర ఆదివాసీ భాషాసాహిత్యం
- కదులుతున్న జానపదం
- బౌద్ధం – వైజ్ఞానిక మార్గం
- రామప్పగుడులకు యునెస్కో సొగసులు

## తెలుగు కోసం ఇద్దరు ముఖ్యమంత్రులూ పోటీపడాలి

◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...
◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...
◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు, డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మనుద్దీన్ షేక్, సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి





నవంబరు 2017


## రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. వ్యాసం, కథ, వచన కవిత, పాట -రచనను ఏ రూపంలో నైనా పంపవచ్చు.

1. వ్యాసాలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కథ 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి. 2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు పి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్ చేసి *editorammanudi@gmail.com* కు పంపాలి. కొరియర్ / రిజిష్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు. 3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ-మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము. 4. రచన స్వంతమేనని, ఇతర పత్రికలకుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ పంపాలి. ముందుగా సోషల్ మీడియాలో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించలేము. **అమ్మనుడి** లో ప్రచురణైన తరువాత ఇతర పత్రికలలోగాని, సోషల్ మీడియాలోగాని ప్రచురించేట్లయితే - **అమ్మనుడి** నుంచి తీసుకున్నట్లు తప్పక పేర్కొనాలి.

## లోపలి పుటలలో....


| | | | |
|---|---|---|---|
| ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చెయ్యండి: | | నందినీ సిధారెడ్డి | 5 |
| సతీష్‌చందర్‌కు తాపీ పురస్కారం సభ : | | | 6 |
| సంపాదకహృదయం : | తెలుగుకోసం ఇద్దరు ముఖ్యమంత్రులూ పోటీపడాలి | | 7 |
| అమ్మనుడి: | తేట తెలుగు ఊటలు-తెలంగాణ మాటలు | నలిమెల భాస్కర్ | 9 |
| పాఠశాల విద్య: | నిరంతర అసమగ్ర మూల్యాంకనం | పెద్దింటి శారంగపాణి | 11 |
| వారసత్వ సంపద: | రామప్ప గుడులకు యునెస్కో సొగసులు | సంకేపల్లి నాగేంద్రశర్మ | 12 |
| కదులుతున్న జానపద విజ్ఞానం- | జయధీర్ తిరుమలరావు | కోడం పవన్‌కుమార్ | 18 |
| ఆదివాసులు: | ఉత్తరాంధ్ర ఆదివాసీ భాషాసాహిత్యాలు | వెలమల సిమ్మన్న | 21 |
| మన పట్టనితనం: | నాడు ఆంగ్ల పాలకులు-నేడు తెలుగు .. | ద్విభాష్యం రాజేశ్వరరావు | 24 |
| తెలుగే ప్రాణం: | గిడుగుతో శ్రీపాద 36 గంటలు | వేదగిరి రాంబాబు | 30 |
| నాటకరంగం: | నేటి తెలుగు నాటకరంగం....... | మధురాంతకం నరేంద్ర | 42 |
| స్పందన: | కథానికల్లో స్త్రీ పాత్రలు మొ॥ | | 44 |
| పిట్టచూపు : | కాశ్మీర్‌లో చర్చల ప్రక్రియకు.... | చలసాని నరేంద్ర | 48 |

ధారావాహికలు :

| | | |
|---|---|---|
| 1. మౌనంలోని మాటలు: సంచారి రావోళ్ళ నాగప్ప ఆత్మకథ- | ఆర్.బి.కుమార్,రం.రామచంద్రరావు | 26 |
| 2. బౌద్ధం-వైజ్ఞానిక మార్గం- 7 ..... | బొర్రా గోవర్ధన్ | 38 |

| | | | |
|---|---|---|---|
| భాషోద్యమ కథానికలు : | 1. ద్రోహఫలం | సింగమనేని నారాయణ | 15 |
| | 2. ఇక్కడనేను-ఎక్కడో వాడు | పి.వి.ఆర్.శివకుమార్ | 34 |

| | | | |
|---|---|---|---|
| కవితలు : | 1. గుండెకాయల ఘోష | సడ్లపల్లె చిదంబర రెడ్డి | 37 |
| | 2. స్నేహ సౌగంధం | ఎస్.ఆర్.పృథ్వి | 41 |



రేఖా చిత్రాలు : **చిదంబరం** కార్టూన్లు : **సరసి**

ఫొటోలు : **శ్రీనివాసులు** కంప్యూటరీకరణ : **సోమయాజులు**



రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:

సంపాదకుడు: **అమ్మనుడి,** జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం,విజయవాడ-520004.

కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136* e-mail : editorammanudi@gmail.com

వలగూడు (ఇంటర్నెట్)లో *www.ammanudi.org* చూడండి.



రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

# తాపీ ధర్మారావుగారిది పాతపాళీ, కొత్తపాళీ... నాది 'తాపీ పాళీ' : సతీష్‌చందర్



ప్రతిష్ఠాత్మకమైన 'తాపీ ధర్మారావు పురస్కారా'న్ని 2017 సంవత్సరానికి కవి, వ్యంగ్యరచయిత, సంపాదకుడు, జర్నలిజం గురువు సతీష్‌చందర్‌గారికి అందజేశారు- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్. ఇందుకోసం అక్టోబరు 15 ఆదివారం ఉదయం హైదరాబాదు-ఖైరతాబాదులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కాలేజి సభామందిరంలో సీనియర్ సంపాదకులు శ్రీ కె.రామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగిన నిండైన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులుడా॥ నందినీ సిధారెడ్డి, ఆత్మీయ అతిథులుగా : తాపీధర్మారావు జీవితం, రచనలపై పరిశోధన చేసిన డా॥ ఏటుకూరి ప్రసాద్, 'తాపీ' మనుమరాలు శ్రీమతి విమలా సోహన్ పాల్గొన్నారు. తొలుత 'తాపీ ధర్మారావు వేదిక' స్థాపకుడు డా॥ సామల రమేష్‌బాబు సభకు స్వాగతం పలికి, అతిథులను వేదికపైకి ఆహ్వానించగా 'తెలుగు జాతి ట్రస్టు' ట్రస్టీలు డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సామల లక్ష్మణబాబు, శ్రీ కోటిపల్లి సుబ్బారావు వారిని సత్కరించారు.

శ్రీ కె.రామచంద్రమూర్తి తన అధ్యక్షోపన్యాసంలో 'తాపీ ధర్మారావు పురస్కారం' ప్రతిష్ఠాత్మకం అయిందనీ, ఇప్పుడు ఈ పురస్కారాన్ని అందుకొంటున్న సతీష్‌చందర్‌కు ఒక్క సినిమారంగంలో తప్ప తక్కిన అన్నిటిలోనూ తాపీతో సారూప్యం ఉందని అన్నారు. పలు పత్రికలలో పనిచేసిన అనుభవంతోపాటు పాతికేళ్లుగా జర్నలిజం పాఠశాలను నిర్వహిస్తూ అనేకమంది జర్నలిస్టులను సమాజానికి అందించిన కృషి సతీష్‌చందర్‌కు ఈ ఘనతను తెచ్చిపెట్టిందని ప్రశంసించారు. ఆయన రచనల్లో అధిక్షేపణ, వ్యంగ్యం పుష్కలం అని అన్నారు.

ముఖ్య అతిథి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ 'సామాజిక మార్పునకు కవులు, రచయితలదే కీలకపాత్ర అనీ, ప్రపంచంలో ఏ ఉద్యమాలు, విప్లవాలు జరిగినా సాహిత్యకారులు ప్రముఖపాత్ర పోషించారని ఉదాహరణలతో ప్రస్తావించారు. తాపీ ధర్మారావు మూఢనమ్మకాలపై, సామాజిక దురాచారాలపై విమర్శనాత్మక రచనలు చేశారనీ, అదే ఆదర్శంతో మంచి సమాజం కోసం సతీష్‌చందర్ విప్లవాత్మక రచనలు చేస్తున్నారని, ఆయన ఆధునిక కవి సామ్రాట్' అని ప్రశంసించారు.

తర్వాత, వేదికపైనున్నవారంతా కలిసి సతీష్‌చందర్ గారిని, వారి శ్రీమతి గౌరీచందర్ గారిని శాలువాతో గౌరవించి, పురస్కార జ్ఞాపికను, మన్ననపత్రాన్ని (సైటేషన్), నగదును అందజేశారు. మన్ననపత్రాన్ని శ్రీ సన్నిధానం నరసింహశర్మ సభకు చదివి వినిపించారు. తాపీ ధర్మారావుగారు రచయితలనుద్దేశించి రాసిన ప్రబోధగీతాన్ని సన్మానానికి ముందుగా 'తెలుగు కోకిల' భూదేవి ఆలపించారు. సతీష్‌చందర్ గారి అభిమానులు, శిష్యులు, అనుచరులు కూడా ఆయనను ఘనంగా సత్కరించారు.

తర్వాత, విశిష్ట అతిథి డా॥ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, అధ్యయనం కలిగిన, అలిసిపోని రచయిత సతీష్‌చందర్ అని అన్నారు. సతీష్‌చందర్ తొలినాళ్లలోనే, తెలంగాణవాదాన్ని సమర్థించారని అన్నారు. తెలంగాణ భావసారూప్యత గల తెలుగువారందరూ ఒక్కటే అన్నారు. ప్రాంతాలకతీతంగా నాడు కవులు, రచయితలు రాసిన రచనలతోనే తాము స్ఫూర్తిపొందామన్నారు. తాపీ రచనలతో తాను స్ఫూర్తిపొందానని, సాహిత్యానికి మార్గనిర్దేశనం చేసిన గొప్ప వ్యక్తి తాతాజీ అని అన్నారు. ఆత్మీయఅతిథి డా॥ ఏటుకూరి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారు తెలుగువారి కోసం తెలుగులో రాయడంపై నాటి సాహిత్యకారుల్లో జరిగిన చర్చను వివరించారు. శ్రమజీవుల నుంచే భాష పుడుతుందనీ అన్నారు. ఆత్మీయఅతిథి శ్రీమతి విమలా సోహన్, "తెలుగుభాషను, తెలుగు జాతిని కించపరిచే ప్రయత్నాలను ఆపివేయండి" అని 1955లోనే తెలుగు వ్యతిరేకులను తాతాజీ హెచ్చరించారని అంటూ, ఎలా రాయాలో ఎలా రాయకూడదో తెలుపుతూ తాపీ రాసిన కవితలను ఉటంకించారు.

తర్వాత తాపీ పురస్కార స్వీకర్త సతీష్‌చందర్ ఎంతో లోతైన అంశాలను, భావోద్వేగాన్నీ తనదైన నిగ్రహంతో, వ్యంగ్యరసభరితంగా, ఆర్ద్రతతో, బాధ్యతతో నిండిన ప్రసంగం చేసి, సభికుల ప్రశంసలను పొందారు. ఈ సందర్భంగా వారి ప్రసంగాంశాలను, ఇతర వివరాలతో కూడిన వారి ప్రత్యేకవ్యాసాన్ని, డిసెంబరు 'అమ్మనుడి'లో చదవండి. సమావేశకర్త డా॥ సామల రమేష్‌బాబు వందన సమర్పణ చేశారు. గురజాడ దేశభక్తగీతం"దేశమును ప్రేమించుమన్నా" పాడడంతో, తాపీ ధర్మారావుగారి చిత్రపటానికి పూలు సమర్పించడంతో ప్రారంభమైన సభలో 200 మందికి పైగా పాల్గొన్నారు వీరిలో రచయితలు, భాషోద్యమకారులు, అభిమానులు, తాపీ కుటుంబసభ్యులు, సతీష్‌చందర్ అభిమానులూ ఉన్నారు.సభ ఆలస్యంగా ముగిసినా ప్రశాంతంగా చివరివరకు పాల్గొని, సభను విజయవంతం చేశారు.

ఛాయాచిత్రాలు : రెండవ పుట(అట్టపై) చూడండి...

సంపుటి : 3 సంచిక : 9
అమ్మనుడి
నవంబరు 2017

సంపాదకీయం

# తెలుగుకోసం ఇద్దరు ముఖ్యమంత్రులూ పోటీపడాలి

ఒకటి నుంచి పన్నెండవ తరగతి వరకూ తెలుగును ఒక పాఠ్యాంశం (సబ్జెక్టు)గా తప్పనిసరి చేస్తామని సెప్టెంబరులో తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారు ప్రకటించిన కొద్దిరోజులకు– ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ దిశగా నిర్ణయం తీసుకోనున్నారని, ఇందుకు సంబంధించిన కసరత్తు జరుగుతోందని, రెండు మూడు రోజుల్లోనే ఉత్తర్వులు వెలువడనున్నాయని రెండు ప్రముఖ దినపత్రికల్లో మొదటిపుటలో పెద్ద పెద్ద వార్తలు ప్రత్యక్షమైనాయి. కానీ నెలరోజులు గడచిపోతున్నా, ఇంతవరకూ ఎటువంటి ప్రకటనా వెలువడలేదు. మేము పదే పదే గుర్తుచేస్తూనే వున్నట్లు 1 నుంచి 10 వ తరగతి వరకూ తెలుగును ఒక సబ్జెక్టుగా తప్పనిసరి చేసిన జి.ఓ.నెం.86/2003 ఉండనే ఉంది. 11, 12 తరగతుల్లో అంటే – ఇంటర్మీడియెట్‌లో మాతృభాష (తెలుగు)ను తప్పనిసరి చేసే ఉత్తర్వు మాత్రం రావడం లేదు. ఇందుకు చంద్రబాబునాయుడు గారి చేతులను కట్టివేస్తున్న శక్తులు సాక్షాత్తు ఆయన మంత్రిమండలిలోనే ఉన్నాయి. ఆ శక్తులే పురపాలకశాఖ క్రింద ఉన్న పాఠశాలల్లో తెలుగు బోధనను నులిమివేసి, తమ వ్యాపారావసరాలకు తగ్గట్లుగా రాష్ట్ర విద్యారంగాన్ని మొత్తంగా శాసిస్తున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ప్రపంచ తెలుగు మహాసభల కోసం ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్న దశలో – ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుగారు రాష్ట్రంలో 1 నుంచి 12 వరకూ తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించడాన్ని తప్పనిసరి చేసేందుకు చట్టాన్నే తేనున్నట్లు, సభలకు ముందుగానే ఇందుకై చర్యలు తీసుకోనున్నట్లు మళ్లీ ప్రకటించారు.

ఇద్దరు ముఖ్యమంత్రులనూ నమ్ముదాం. ఆలస్యంగానైనా, ఈ చిన్న పనినైనా తెలుగు కోసం చేస్తామన్నందుకు వారికి అభినందనలు. అయితే, ఇక్కడ వారిద్దరూ పట్టించుకోని కీలకాంశం ఒకటి ఉంది. తెలుగుగానీ, మరే భాష గాని, నేటి అవసరాలన్నిటికీ తగ్గట్లు నిరంతర వినియోగంలో పెడితేనే మనుగడలో ఉండి, అభివృద్ధి చెందుతుంది. అంటే శాస్త్ర, సాంకేతిక రంగాలు సహా సమస్త రంగాల్లోనూ ఆ భాషను బోధనకు, పరిశోధనకు, పాలనకు, ప్రచారానికి అన్ని అవసరాలకూ పూర్తిస్థాయిలో వినియోగించాలి. అప్పుడే ఇతర భాషల నుండి కూడా జ్ఞానాన్ని మన భాషలోకి తెచ్చుకోవడమూ, మన సృజనాత్మకతను, ఉత్పాదకశక్తినీ పెంచుకోవడమూ సాధ్యపడుతుంది. దీనికి తొలిమెట్టయిన ప్రాథమికవిద్యను మాతృభాషలోనే బోధించడాన్ని తప్పనిసరి చెయ్యడం మొట్టమొదటి కీలకాంశం. కనుక రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఒక విధానంగా దీనిని తేవడానికై చట్టాన్ని అత్యవసరంగా తేవాలి.

దీనితోపాటు ఒక మీడియంగా ఇంగ్లీషును ప్రాథమికవిద్య నుంచే పసిబిడ్డలనెత్తిన రుద్దాలన్న అసంబద్ధ ఆలోచనను తక్షణం విరమించుకోవాలి. ప్రాథమికవిద్య దశలో ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా మాత్రమే సమర్థులైన ఉపాధ్యాయులతో నేర్పిస్తే సరిపోతుంది. ప్రాథమిక విద్య పూర్తయ్యేసరికి, విద్యార్థికి తన మాతృభాషపై పట్టుతోపాటు, ఆంగ్లంతో తగినంత పరిచయం ఏర్పడుతుంది. 6వ తరగతి నుండి 10 వరకూ, ఆపైనా రెండు మాధ్యమాలలోనూ బోధనకు అవకాశాలనందించడంతోపాటు ఇంగ్లీషు మాధ్యమ విద్యార్థులకు తెలుగును ఒక భాషగా శ్రద్ధగా నేర్పించడాన్ని సాగించాలి. రెండు మాధ్యమాల విద్యార్థులకూ కొన్ని సబ్జెక్టులను మాతృభాషలోనూ, కొన్ని సబ్జెక్టులను ఇంగ్లీషులోనూ బోధిస్తే – క్రమంగా రెండు భాషల్లోనూ నేర్చుకోగల, వినియోగించగల శక్తి ఏర్పడుతుంది. ఇది విద్యార్థికి ఆపైదశల్లో – డిగ్రీ, పిజిలలో మరింతగా సమర్థంగా దూసుకుపోవడానికి – సృజనాత్మకతతోపాటు విస్తరించడానికీ, అవకాశాల నందుకోవడంతోపాటు తన సేవలను తన మాతృభూమికి, ప్రజలకు అందించడానికీ సమర్థతనిస్తుంది.

ప్రజాశ్రేయస్సు, దేశశ్రేయస్సు దృష్ట్యా విద్యారంగానికి సంబంధించి స్పష్టమైన, శాస్త్రీయమైన విధానాన్ని రూపొందించుకోవడం కోసం రాష్ట్రాలూ, కేంద్రమూ సరికొత్త ప్రయత్నానికి పూనుకోవాలి. రాజ్యాంగం ప్రకారం 'విద్య' ఉమ్మడిజాబితాలో ఉంది. జి.ఎస్.టి. విషయంలోనో, ఎన్నికల విషయంలోనో, జాతీయ స్థాయి విధానాలు

- డా॥ నలిమెల భాస్కర్
9704374081

# తేట తెలుగు ఊటలు- తెలంగాణ మాటలు

తెలంగాణ భాషలో దేశిపదాలు దోసిళ్ళకొద్ది దొరుకుతాయి. తెలంగాణా పల్లెవాసుల సంభాషణలోను, సరస సల్లాపాల్లో , కోపతాపాల్లో దేశ్యాల పాళ్ళే ఎక్కువ. ఏమాత్రం విద్యాగంధం లేని గ్రామీణులు గతానుగతికంగా తమకు సంక్రమించిన ఈ తేటతెలుగు మాటల్ని వినియోగిస్తారు. వీరి భాషా వ్యవహారంలోని ఈ పద ప్రయోగాలు గుండెలోతుల్లోంచి వచ్చే నిర్మల ప్రవాహాలు. ఈ అమ్మభాష లోని నుడులు తత్సమ తద్భవాలు కావు. అన్యదేశ్యాలు అసలే కావు. మమతానురాగాలు వెల్లివిరిసే తల్లిపలుకులు.

తెలంగాణ పల్లీయుల మాటల్లో "కంటు" ఒకటి. దీనికి పగ, విరోధం అని అర్థాలు. ఆ అర్థాల్లో ఈ పదం సమర్థంగా వ్యవహారం ఉంది. అందరికీ కంటు అయినంక మనం ఎట్ల బతుకుతం?" వంటి వాక్యాలు నిత్యం జనం నోళ్ళలో వినబడుతుంటాయి. విరోధమూ, శత్రుత్వమూ మొదలైన సంస్కృత పదాలకు బదులు ఈ తెలుగు పదం నిరాఘాటంగా ప్రయుక్తమవుతున్నది. మరొకటి "కంటె". తెలుగులో తత్సమాదుల ప్రభావం ఎక్కువ కనుక మనం క్రమంగా అమ్మనుడుల్ని మరిచిపోతున్నాం. "కంఠాభరణం" అంటే అర్థమయి పోతుంది చప్పున. కంఠమూ, ఆభరణమూ...ఇవి రెండూ తెలుగు మాటలు కావు. "కంటె" అచ్చ తెనుగు మాట. అందుకే శబ్దరత్నాకర కర్త బహుజనపల్లి సీతారామాచార్యులు దీనికి "మెడను ధరించెడి చక్రాకారపు స్వంగాభరణ విశేషము" అని అర్థం చెప్పారు. తెలంగాణ పల్లెల్లో జానపదులు కంటెలు ధరిస్తారు.

తెల్లకాయితాలు మనందరికీ తెలుసు. ఆ కాగితాలు నాణ్యమైనవి కాని సందర్భాల్లోనూ, అవి చాలా పాతబడి పోయిన సమయాల్లోనూ వాటిని "కంది కమ్మలు" అంటారు. అంటే ఆ కాయితాలకు అంతకు ముందున్న తెలుపు పోయి అవి క్రమంగా కందివర్ణం లోకి మారిపోయినవన్నమాట! లేదా "కందు" అనే క్రియకు వున్న "నలుపగు" అన్న అర్థాన్ని ఆపాదించవచ్చు. కంది కమ్మలు అంటే కాస్తనలుపు రంగుకి దగ్గరగానూ, కంది వర్ణానికి సమీపంగానూ వున్న బాపతు.

ఇవాళ అందరం బాల్‌పాయింట్ పెన్నులు వాడుతున్నాం. గానీ మునుపు ఫౌంటేన్ పెన్నులు వుండేవి. వాటిలో సిరా నింపవలసి వచ్చేది. ఆ తర్వాత రాత రాయడానికి పూనుకొనేవాళ్ళం. అయితే అలా రాసేటప్పుడు సాధారణంగా చాలా పెన్నుల్లోంచి పోసిన సిరా కారుతూ చేతివేళ్ళన్నీ సిరామయం అయ్యేవి. తెలంగాణలో ఇటువంటి పెన్నుల్ని చూసి "ఈ పెన్ను గోరంగ కక్కుతుంది" అని అంటారు. "కక్కు" అనేది కడుపులోనిది వెలిపుచ్చడం. కలాల కడుపుల్లోంచి వెడలిరావడం కనుక పెన్ను కక్కడం అన్నమాట! అసలు కలం కక్కడం అన్నది ఎంత కళాత్మకం! మరెంత కవితాత్మకం!!. "ఇంకెంత సృజనాత్మకం!!

తెలుగు భాషలో "కట్టడి" అనేమాట తరచూ వినవస్తుంది. కానీ ఈ మాట శబ్దరత్నాకర నిఘంటువులో లేనే లేదు. అది "కట్టడ" రూపంలో వుంది. అంటే "నియమము" అని అర్థం. అందుకే

> **ఇట్లాంటి జాతీయాల తీరు తీయాలు చెప్పనలవి కానివి. ఇటువంటి తెలుగు పదాల అర్థతాత్పర్యాలు వర్ణించవీలులేనివి. వేలాది అమ్మనుడులు తెలుగులో అతివేలంగా వుండి తమ తెలుగుతనాన్ని వేనోళ్ళ చాటుతున్నాయి. వివరించి చెప్పే వీలున్నప్పుడల్లా వీటి గురించి విశదం చేసుకోవడమే అసలు సిసలు విషయం.**

తెలంగాణలో ఈనుడి అచ్చు అదే రూపంలో "వానికి ఏమన్న కట్టెడ చేస్తే మంచిగుండేది. వాడు తెగిన పతంగి (గాలిపటం)" అనే వాక్యాల్లో వ్యవహృతం.

ఉగాది పండుగనాడు పచ్చడి చేసుకోవడం, పంచాంగం వినడం వంటిది సర్వసాధారణం. అంతే ప్రాయికంగా అరోజు భక్ష్యాలు చేస్తారు. వీటినే పోవెలు అనికూడా అంటారు. సాధారణంగా ఈ పోలెలలకు శనగపప్పును వాడుతారు. ఉడకబెట్టగా మిగిలిన రసాన్ని "కట్టు" అంటారు. ఈ "కట్టుచారు" నూతన సంవత్సరాది నాడు దాదాపు ప్రతి కుటుంబంలో వుంటుంది. తెలుగు నిఘంటువులు "ఉడికిన కందిపప్పులోనగువాని రసము" అని అందువల్లే అర్థవివరణ చేసింది. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రజలందరూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఏకత్రాటిపై నడిచారు. ఈ ఏకత్రాడులో "ఏక" సంస్కృతం. "త్రాడు" తెలుగు. ఇది తమాషా సమాసం. మరి తెలంగాణలో దీన్ని ఏమంటున్నారు? "అందరూ ఒక్క కట్టుమీద వున్నరు" అని వ్యవహరిస్తున్నారు. ఇందులో "ఒక్క" తెలుగు. "కట్టు" సైతం తెలుగు. ఇది పూర్తి ద్విగు సమాసం. ఆయా ఉద్యమాల్లో ఆయా నిబంధనలతో ప్రబలి వుండడమే "ఒక్క కట్టుమీద ఉండుడు".

పూర్వం తెలంగాణ పల్లెల్లోకి "గొంగళ్లకూ కడలు ఏస్తం" అంటూ వీధివీధినా కొంతమంది తిరిగేవారు. ఈ కడలు వేయడం ఏమిటి? గొంగళ్ళను గుడ్డలు నేసినట్లే నేసి వదిలితే వాటి చివరల్లోని వున్ని దారాలు కొంతకాలానికి విచ్చుకొని వూడిపోతాయి. అట్లా పోకుండా వుండాలంటే వాటికి "కడలు" వేయాలి. "కడ" అంటే అనేక అర్థాలు. ఇక్కడ కడ అంటే పార్శ్వము, ప్రక్క, చివర, అంతము అని గ్రహించాలి. "కడ" అన్నది ఎంత చక్కని మాట!

"ఏమో మందిలకు రాక కడకడలు పోతున్నవేందిరా?" వంటి ప్రశ్నలోని "కడకడలు" ఏమిటి? కొంతమంది సాంఘికీకరణం చెందక జనాల్లో వుండక ఏకాకులు అవుతుంటారు. వీరు జనానికి కొంత దూరంగా జరిగిపోతుంటారు. బహుశః వీళ్ళు అంతర్ముఖులు కావచ్చు. మరి "కడకడలు"కు అర్థం ఏమిటి? కడ అంటే దూరం అన్న అర్థమూ వుంది. తెలంగాణ మాట ఎంత అర్థవంతమో అర్థమవుతుంది కదా!

"కడమ" పదానికి కొలుత, శేషము అని అర్థాలు. ఈ పదం చాలా చక్కగా జానపదుల మాటల్లో వినవస్తుంది. "కడుమపైసలు ఎన్ని వున్నయో చెప్పు. మిగిలిన డబ్బులు ఎంతో చెప్పుమనే భావం వుంది పై వాక్యంలో. మిగిలిన, మిగతా, శేషముగా వున్న పైసలు

-సంకేపల్లి నాగేంద్రశర్మ
9441797650.

# రామప్ప గుడులకు యునెస్కో సొగసులు?



పురావస్తు శాఖ విశ్రాంత అధికారి రంగాచార్యులు, ఏఎస్ఐ మల్లేశంతో కలసి బుధవారం రామప్ప ఆలయంలో శిల్పాలు పరిశీలిస్తున్న ప్రఖ్యాత నర్తకి, నృత్య పరిశోధకురాలు, యునెస్కో కన్సల్టెంట్ చూడామణి నందగోపాల్

**ద**క్షిణ భారతదేశంలోనే కాకతీయుల అపూర్వ శిల్పకళాసంపదలైన పూర్వ వరంగల్ జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట రామప్ప గుళ్ళ వైభవాన్ని దేశ, విదేశీ యాత్రికులను ఆకర్షించి, తద్వారా మన వారసత్వ సంస్కృతిగల విశ్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచడానికి యునెస్కో గుర్తింపుతేవడానికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశయం ఫలించనున్నట్లు తెలిసింది. ఇందులకై వరంగల్‌లోని కాకతీయ హెరిటేజ్ ట్రస్టు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సహకారాన్ని అందించ డానికి ముందుకు వచ్చాయి. తెలంగాణా ఆవిర్భావం తర్వాత 2014 నుండి ఈ ప్రతిపాదనల్ని కేంద్రం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనిరాగా, గత ఫిబ్రవరిలో కేంద్ర టూరిజం శాఖామంత్రి మహేష్‌శర్మ తగిన సమాచారాన్ని పంపించాలని కోరినట్లు తెలిసింది. 804 సంవత్సరాల చరిత్రకల ఈదేవాలయ సముదాయాల్ని కాకతీయ గణపతి చక్రవర్తి సేనాని రేచర్ల రుద్రుడు నిర్మించినట్లు శాసనాధారాలు చెబుతున్నాయి. ఎత్తైన వేదికపై, నక్షత్రాకారంలో ఈదేవాలయాల నిర్మాణం జరిగింది. 2013లో ఈదేవాలయం 800వ వార్షిక ఉత్సవాలను రామప్ప ఆలయం లోనే నిర్వహించారు. ఒక పక్క కాకతీయ శిల్పాలు, గుడులపై అఖిల భారత పురావస్తు సర్వేక్షణా సంస్థచే (ఏఎస్ఐ)సర్వే జరుగుతుండగా, మరోపక్క యునెస్కో ప్రతిపాదనలు రామప్పకు రావడం గర్వించదగిన విషయమే. రామప్పకు గుర్తింపువిషయంలో కేంద్రం ప్రదర్శిస్తున్న చొరవను రాష్ట్ర పురాతత్వ పర్యాటకశాఖల మంత్రి అజ్మీరా చందూలాల్ ఆహ్వానించారు.

కేంద్రం సూచనల మేరకు పాలంపేటలోని రామప్ప దేవాలయా లను పరిశీలించడానికి గత నెల ఆగస్టు 14,15,16 తేదీలలో మూడు రోజులపాటు యునెస్కోతో సంబంధమున్న ఒక సాంకేతిక బృందం పర్యటించి వెళ్ళింది. ఈ బృందం వారిచ్చే నివేదికపై యునెస్కో గుర్తింపు లభిస్తుందా? లేదా అన్నది వేచిచూడాల్సివుంది. ఈమేరకు రామప్పకు సంబంధించిన తగిన సాంకేతిక నివేదికల తయారీలో కేంద్ర, రాష్ట్ర పురావస్తుశాఖలు జమిలిగా నిమగ్నమై సహకారం అందిస్తున్నాయి. తెలంగాణా ఆవిర్భవించిన తర్వాత, హైదరాబాద్‌లోవున్న ఉమ్మడి ఆర్కియాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా రెండుగా ఇటీవల విభజనైంది. ఆంధ్రప్రదేశ్ కార్యాలయం అమరావతిలో ఏర్పాటు కాగా, తెలంగాణా విభాగం కార్యాలయం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్‌లో 130 మాన్యుమెంట్స్ గుర్తింపుపొంది వుండగా, తెలంగాణాలో కేవలం 8 మాత్రమే గుర్తింపుకు నోచుకున్నవి. ఈరెండు విభాగాలకు విడివిడిగా కేంద్రబడ్జెట్‌లో కేటాయింపులు జరిగే అవకాశాలున్నాయి. తెలంగాణాలో రామప్ప సముదాయ దేవాలయాలు భారతీయ సర్వేక్షణా పురాతత్వ సంస్థ విభాగంలోవుండగా, గుర్తింపుపొందియున్న ఎనిమి దింటిని సమగ్రంగా అభివృద్ధి పరచడమే కాకుండా, వీటి సంఖ్యను కనీసంగానైనా 60వరకు పెంచాలన్న డిమాండ్ గట్టిగా తెలంగాణా చరిత్రకారుల నుండి వినవస్తున్నది. ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణా లోని పురాతన కట్టడాలెన్నో నిర్లక్ష్యానికి గురికావడమే కాకుండా, కనీస ఆదరణకు నోచుకోలేక శిథిలదశకు చేరుకొని, నేలమట్టమైపోయాయి. ఇందులకు రామప్ప ఉప ఆలయాలు 18వరకు వుండగా ఇందులో చాలావరకు నేలమట్టమైపోవడమో, శిథిలదశకు చేరడమో జరిగాయి. గ్రహణం వీడని మరి కొన్ని ప్రాచీన కట్టడాలు శిథిలదశకు చేరుకుంటున్నాయి. హన్మకొండ లోని వేయిస్తంభాలగుడి వివాహ మండప పునర్మిర్మాణం పనులు పుష్కర కాలం దాటినా పూర్తి కాలేదు.

తెలంగాణాలో కాని, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో కాని యునెస్కో గుర్తింపుపొందిన కట్టడాలు ఇంతవరకు ఒక్కటైనా నమోదుకాకపోవడం విచారకరం. మహారాష్ట్రలో 4, కర్నాటకలో2, తమిళనాడులో2, గోవాలో ఒకటి నమోదయ్యాయి. గత 60ఏళ్ళ నుండి ఉమ్మడి రాష్ట్రంలో ఈశాఖ ప్రగతి పట్ల పాలకులు చూపిస్తున్న ఉదాసీనతల్ని ఖండించాల్సిందే. ఇప్పటికైనా కళ్ళుతెరిచి, తేరుకొని తగిన శ్రద్ధాసక్తులు చూపిస్తే ప్రాచీన కట్టడాలను రక్షించుకొనే అవకాశాలున్నాయి. యునెస్కో 1972నుండి ప్రపంచ ప్రసిద్ధ కట్టడాలకు, పాకృతిక అంశాలకు అంటే ఉద్యాన వనాలకు, జలపాతాలకు, వన్యమృగ అడవులకు గుర్తింపునిస్తోంది. 1983లో దేశంలో తొలిసారిగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలోని అజంతా, ఎల్లోరా గుహలకు గుర్తింపునిచ్చింది. 1983 నుండి 2017 వరకు దేశంలో యునెస్కోవారు 36 అంశాలకు గుర్తింపు నివ్వగా, ఇందులో 28 సాంస్కృతిక కట్టడాలు కాగా, మిగతావి ప్రాకృతిక అంశాలు. నడుస్తున్న ఈ 2017 సంవత్సరంలో గుజరాత్ రాజధాని అహమ్మదా బాద్ సిటీకి వారసత్వపు హోదాని కట్టబెట్టింది. గాంధీజీ నర్మదా తీరంలోని సబర్మతీ ఆశ్రమం ఇందులో చేరి వున్నాయి. అంతకు ముందు బీహార్‌లోని ప్రాచీన నలందా బౌద్ధవిశ్వవిద్యాలయానికి దక్కింది. పొరుగున వున్న మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, గోవా తదితర రాష్ట్రాలు యునెస్కో గుర్తింపుకొరకు తహతహలాడుతుండగా, రెండు తెలుగు రాష్ట్రాలు ఈగుర్తింపుతెచ్చుకోవడంలో పూర్తిగా వెనకబడి వున్నాయని చెప్పవచ్చును.

మిగతా రాష్ట్రాలతో పోల్చుతూ, ఒక విహంగవీక్షణంగా చూస్తే,



–కోడం పవన్‌కుమార్
9848992825

# కదులుతున్న జానపద విజ్ఞానం

**నాలుగు దశాబ్దాలపాటు జనం గుండెల్లోంచి ఏరుకున్న దగాపడ్డ జన సంస్కృతిని ఒడిసిపట్టాడు. జానపద కళల పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా, ప్రొఫెసర్‌గా జయధీర్ తిరుమలరావు తెలుగు సాహిత్యానికి అపార సంపదను అందించాడు. ఆసియా ఖండంలోని తొలి జానపద పరిశోధన చేసిన ఆచార్య బిరుదరాజు రామరాజుకు కొనసాగింపుగా గిరిజన సంప్రదాయ పరిశోధనా వారసత్వాన్ని అందిపుచ్చుకున్నాడు. ఆయనొక కదులుతున్న జానపద విజ్ఞానం.**

'**అ**రణ్యనేత్రం' తెరిచింది మొదలు... అడవి బిడ్డల సంస్కృతి, సంప్రదాయాలు, కళలపై చూపు నిలిపాడు. 'ఆర్ట్ లవర్స్'తో సాహిత్యంపై ఇష్టం పెంచుకుని, ప్రజాకళలతో జీవనం సాగించడం మొదలుపెట్టాడు. ఆదిలాబాద్ అడవులు మోసుకొచ్చిన ఇంద్రవెల్లి పోరాటం, శ్రీకాకుళ వనాల మీంచి వీచిన గిరిజనోద్యమం, నల్లమల దండకారణ్యం మోసుకొచ్చిన నక్సల్బరీ పోరాటం, సిరిసిల్లా – జగిత్యాల కల్లోలిత ప్రాంతాలలో కదిలిన పల్లెల స్ఫూర్తి. ..ఆయనను కవిగా, పరిశోధకుడిగా, కాలమిస్టుగా, మౌఖిక సాహిత్య కళారూపాల అధ్యయనకర్తగా మలిచింది. సాంఘిక, రాజకీయ, ఆర్థిక, చారిత్రక, మానవ పరిణామాది సామాజిక శాస్త్రాల వివేచనని సమన్వయపరుస్తూ సాహిత్య కళామర్మాలను ఈ ప్రక్రియలన్నింటిలో విప్పి చెప్పే ప్రయత్నం చేశాడు. ప్రజా ఉద్యమాలతో పెనవేసుకున్న జీవన నేపథ్యం నుంచీ, జానపద సాహిత్య కళారూపాల అన్వేషణలో మారుమూల పల్లె ప్రజలతో మమేకమైన అనుభవాల నుంచీ, సమాంతర సాహిత్య చరిత్ర పరిశోధనపై చేసిన లోతైన అధ్యయనం నుంచీ జానపద కళాశక్తిగా మారాడు. తోలుబొమ్మల నుంచి సమాంతర సినిమా వరకూ మంచి చెడులను విశ్లేషించాడు. గ్రంథాలయాలు, ప్రాచ్య లిఖిత గ్రంథాలయాల్లో చారిత్రక పత్రాల దుమ్ము దులిపి బయటి ప్రపంచానికి పరిచయం చేశాడు. అరుదైన తాళపత్ర గ్రంథాలు, కనుమరుగైన సాహిత్య కళారూపాల చరిత్రతో ప్రదర్శన జరిపి విలువైన సంపదను ప్రజల ముందు ఉంచాడు. అట్టడుగు జనం గుండెల్లో నిక్షిప్తమైన పదాల ఆనవాళ్ళ కోసం శోధన చేస్తూనే ఉన్నాడు. అతడే జయధీర్ తిరుమలరావు. సమాజాన్ని భిన్న కోణాల్లో విశ్లేషిస్తూ మోదుగుపూల వనాల మీంచి మోసుకొచ్చే ఇప్పపూల పరిమళపు గాలిలో జానపద సాహిత్యానికి ఉన్న విశిష్టతను గుర్తించాడు. గురి చూసి వదిలే గిరిజనుడి బాణానికున్న చూపుతో జానపద సాహిత్యపు ఆనవాళ్లు వెదికాడు. వెదురు వనంలో వినిపించే సంగీతానికి తోడైన గిరిజన గుస్సాడి నృత్యంలో ఆర్తిని వెతికి పట్టుకున్నాడు.

వరంగల్ జిల్లా హన్మకొండలో 1950లో జన్మించిన తిరుమలరావు, రాజరాజ నరేంద్ర గ్రంథాలయం ద్వారా పుస్తకాలు చదివే అభిరుచి పెంచుకున్నాడు. శరత్ నవలలు చదివి సాహిత్యంపై అనుబంధాన్ని ఏర్పరచుకున్నాడు. చంద్రజోషి నవల 'ప్రేతముఛాయ'తో ప్రభావితమై మనుషుల అంతరంగాల మర్మాన్ని తెలుసుకోగలిగాడు. జాతర్లలో తిరగడం, ఆలయాలను సందర్శించి నిర్మాణాలను పరిశీలించడం, శాసనాలను సేకరించడం చిన్ననాటి నుంచే అభిరుచిగా మలుచు కున్నాడు. ఈ క్రమంలో కవిత్వం ప్రేమగా మారడం, పరిశోధన తప్పనిసరి అవడం, సాహిత్య కళారంగాలకు చెందిన మౌఖిక అంశాలను సేకరించడం, భద్రపరచడం, విశ్లేషించడం అనివార్యమైన అంశాలుగా ఎంచుకున్నాడు. తన నలభైఏళ్ల సాహిత్యయాత్రలో అరణ్య నేత్రం, ప్రతిధ్వనులు పేరిట కవితాసంపుటాలు, 'తెలంగాణ రైతాంగ పోరాటం –ప్రజాసాహిత్యం'పై పరిశోధనా గ్రంథం, డాక్యుమెంటరీ ఫిలిం, జాంబ పురాణం, పొది, తొవ్వముచ్చట్లు తదితర పుస్తకాలను వెలువరించాడు. ప్రజా కళారూపాలు, సుద్దాల హనుమంతు పాటలు, తెలంగాణ పోరాట పాటలు, రౌండ్ టేబుల్ రాయబారం, జమీన్‌రైతు నాటకం, దళితగీతాలు తదితరమైన పుస్తకాలు తన సంపాదకత్వంలో వెలువడ్డాయి. కె.శ్రీనివాస్, యాకుబ్, లక్ష్మి తదితర ప్రముఖుల పరిశోధనలకు గైడ్‌గా ఉన్నాడు. జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు, వర్క్‌షాప్‌లలో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించాడు. జానపద గేయాలు, కరపత్రాలు మొదలైన అంశాలతో ప్రాజెక్టులు చేపట్టాడు. కథ, కవిత్వం, వ్యాసం, పాటలు తదితరమైన వందలాది పుస్తకాలకు ముందుమాటలు రాశాడు. ఆదివాసీ లిపి, సంస్కృతి, రూపాల ప్రదర్శన, జ్ఞాపకాల సేకరణ తనకిష్టమైన పనిగా ఎంచుకుని ముందుకు సాగుతున్నాడు.

*'అరణ్యవృక్షం నీడన / అలనాటి సిద్ధార్థుని జ్ఞానోదయం*
*జీవితాల్లో జీవించిన / నేటి అర్థుడికి అరణ్యజ్ఞానోదయం*
*నేను సిద్ధార్థుణ్ణి కాను – అర్థుణ్ణికాను*
*నేను చార్వాకుణ్ణి కాను – గాంధీనీకాను*
*నేను మార్క్సునీకాను – మావోనీకాను*
*నేను – అందరినీ జీర్ణం చేసుకుని కొత్త పిడికిలి బిగిస్తున్నవాణ్ణి!'*

అని రెప్పలు విప్పుకున్న 'అరణ్య నేత్రం' నుంచి ప్రకటించాడు.

1970 తర్వాత తెలుగు కవిత్వానికి విప్లవపదం ప్రాణం పోసింది. నక్సల్బరీ, శ్రీకాకుళం, సిరిసిల్ల, జగిత్యాల, గోదావరిలోయలో ఎక్కడబడితే అక్కడ అన్నార్తులు, అశాంతులు, అసంతృప్తి సాయుధ పోరాటం వైపు మళ్ళింది. ఆ సమయంలోనే కవులు, కళాకారులు, రచయితలు, గాయకులు తమ సాంస్కృతిక వ్యాసంగాన్ని విప్లవ పోరాటాల ఉపరితల కార్యక్రమంగా ఎంచుకుని ప్రస్థానం సాగించారు. అప్పుడే జయధీర్ తిరుమలరావు 'ఆర్యణనేత్రం' రెప్పలు విప్పుకుంది. కొత్త పిడికిలి బిగించి ముందుకు సాగాడు. సామాజిక ప్రయోజనం

## సి మాటలు

## ళ్ళు నాగప్ప ఆత్మకథ)



**నా** పేరు నాగప్ప. పేరు ముందు రావోళ్లు చేరుకుంది. రావోళ్ళు అన్నది మా బుడకట్టు పేరు. మా నాన్న పేరు కాటప్ప. అమ్మ పేరు జంబమ్మ. మా అమ్మ మొత్తం పదమూడు మంది పిల్లల తల్లి. అందులో ఆరుమంది పిల్లలు చిన్నగా ఉన్నప్పుడే చనిపోయారట. ఒక తమ్ముడు మెదడులో కణితి ఏర్పడి చనిపోయాడు. మేము ముగ్గురు అన్నదమ్ములం, ముగ్గురు అక్కలు ఇప్పుడు ఉన్నాం. ఇంటి దేవుడు ఈరనాగమ్మ. జాతి సింధోళ్ళు. సింధోళ్ళు అన్నది ఈ మధ్యన తెలిసి వచ్చింది. అంతకు ముందు దురగి మురగి, ఈర్‌గోల్‌తో (కొరడాతో) కొట్టుకునేవాళ్ళు, దుర్గమ్మను ఆడించేవారు ఇలా మొదలైన పేర్లతో పిలిచేవారు. మాకు ఒక నేల అంటూ లేదు. కులం వల్ల తక్కువ అని ఎవరినైతే చూస్తారో అలాంటివాళ్ళ ఇళ్ళల్లోనూ తిరుపమెత్తుతాం. ఊరి బయట ఏదో ఒక బయలుప్రదేశంలో గుడారం వేసుకుని ఉంటాం. భిక్ష అడగటం అయిందని అనిపిస్తే ముందరి ఊరికి అదే కాయకానికి వెళతాం. మా ఆస్తి అంటే అడుక్కునే బోగాణి ఒకటి, దేవుడి బుట్ట, గంట, ఈర్‌గోల్ (కొరడా), ఒకటిరెండు జోలెలు, గుడారం, వేట కుక్కలు, ఆవులు, ఎద్దులు మేకలు, వలలు ఇంతే. మాతోపాటు మా కుటుంబమూ సంచారంలో ఉంటుంది. ఇది మా కులస్త బతుకుల చిరుపరిచయం.

ఇక నా జీవితంలోని కొన్ని సంగతులనైనా మీకు చెప్పాలని అనిపిస్తోంది. నాకు తెలిసినంత చెబుతాను. చదవటం, రాయటం నాకు రాదు. నేను చెప్పిన విషయాలు ఇప్పుడు ఎక్కువ తక్కువలు అయియుండొచ్చు. నేను చెప్పిన విషయాలకు నా ఆత్మీయులు కుమార్ సార్‌గారు అక్షర రూపం ఇచ్చారు. ఇక నా ముందరి కతను వినండి.

**పుట్టుక గురించి**

నేను పుట్టింది ఎనుమలదొడ్డిలో ! అది ఆంధ్రప్రదేశ్‌లోని ఆలూరు పక్కనున్న గుడేకల్లు ఎమ్మిగనూరు దగ్గర. పుట్టిన సంవత్సరం తెలియదు. మాలాంటి సంచారులకు సంవత్సరాలు, కాలాలు ఎలా తెలుస్తాయి? నేను పుట్టిన కొన్నేళ్ళకే సిరుగుప్ప గుండా బళ్ళారి తావుకు వచ్చామట. మొదట తెక్కలకోట, కురుగోడు తరువాత కంప్లి వైపు వచ్చామట. నేను కంప్లికి వచ్చినపుడు ఇంకా చిన్నవాడినే. నేను చిన్నవాడిగా ఉన్నప్పుడే అక్కల పెండ్లిండ్లు జరిగిపోయాయి. కంప్లిలో ఇప్పుడు చంద్రకళా టాకీస్ ఉంది కదా. దాని ముందు పెద్ద గుంట ఉండేది. అక్కడంతా ముళ్ల చెట్లే. ఒక చెట్టు కింద మా గుడారం వేశాం. మాలాంటి వాళ్ళవే ఏడెమిది గుడారాలు అక్కడ తలెత్తాయి.

మా ఇంటి ఆస్తి అంటే ఒక దేవుడి బుట్ట, గంట, ఒక కొరడా, అదే అమ్మ పాతబట్టలతో కుట్టిన దేరా (గుడారం), కావడి, కొన్ని వెదురు కర్రలు. అందరికీ బిచ్చ అడుక్కోవటానికి ఒక్కొక్క పాత తట్ట, గిన్నెలు, ఒకటి రెండు జోలెలు.

అందరూ బిచ్చానికి వెళ్ళాలి. కడుపు నింపుకోవాలి. ఒక్కొక్క రోజు కూలీ దొరికినపుడు అక్క, అమ్మ ఇద్దరూ కూలీపనులకు వెళ్ళేవారు. భిక్షాటనకు గుడారాలతోపాటు కుటుంబంతోపాటు ఒక ఊరు నుంచి మరో ఊరుకు వెళ్ళేవాళ్ళం. ఇది మా జీవితం.

ఇలా బిచ్చానికి వెళ్ళడం మొదలుపెట్టిన తరువాత నెమ్మదిగా నేను పెద్దవాడిని కాసాగాను.

**అమ్మ వెళ్ళిపోయిన కథ :**

నేను ఆరేళ్ళ వయసు వాడిని. అప్పుడు మా ఏడెనిమిది కుటుంబాల వాళ్ళం బళ్ళారికి వచ్చి నెల వున్నాం. బళ్ళారి ఎస్.ఇ. సర్కిల్ దగ్గర కుమారస్వామి గుడి ఉంది కదా ! దానిదగ్గర ఒక పెద్ద రావిచెట్టు ఉంది. ఆ రావిచెట్టు కింద మా వాళ్ళు గుడారాలు వేసుకున్నారు. అందులో మా గుడారమూ ఒకటి.

ఒక రోజు ఉదయం అమ్మ బిచ్చం అడుక్కోవడానికి సిద్ధం అవుతోంది. అమ్మా, నాన్నల మధ్యన మాటకు మాట పెరిగి గొడవ జరిగింది. అమ్మ తాను ఎక్కడైనా వెళ్ళిపోతాను అని చెప్పి వెళ్ళిపోయింది. నా తరువాత అమ్మ మరో ఇద్దరు తమ్ములను కన్నది. వారిలో చిన్న తమ్ముడిని చంకలో ఎత్తుకుని తన జోలెతోపాటు వెళ్ళడానికి తయారైంది. నాకు అమ్మ దగ్గరే చనువు ఎక్కువ. అమ్మను నేను ఎన్నడూ వదిలి వుండేవాడిని కాను. అమ్మ కొంగు పట్టుకుని నేనూ అమ్మ వెనుకే వెళ్ళడానికి నిలబడ్డాను. అప్పుడే మాకు దూరపు బంధువైన వ్యక్తి వచ్చాడు. అతను నాకు మామ అవుతాడు. మా అమ్మకు తమ్ముడవుతాడు.

అ వ్యక్తి అమ్మతో, "అక్కా, యాడికి పోతావు? యాడికి పోతావో చెప్పు" అంటూ పదేపదే అడగటం మొదలుపెట్టాడు.

అమ్మ కురుగోడు వైపు వెళతానని చెప్పింది.

అటు తరువాత ఊళ్ళో బిచ్చం ఎత్తుకుని కురుగోడు బస్సెక్కి క్రాసురోడ్డుకు వెళ్ళాం. కురుగోడంతటా బిచ్చం అడుక్కుని రాత్రి బస్టాండు పక్కన ఉన్న స్కూలు కట్ట మీద పడుకున్నాం. నేనింకా నిద్రపోలేదు. రాత్రి ఏడున్నర అయింటుంది. ఉదయం ఎటువైపు వెళతావు అని అడిగిన వ్యక్తి , అంటే



–డా॥వేదగిరి రాంబాబు
9391343916

# గిడుగు రామమూర్తి పంతులుగారితో 36గంటలు గడిపిన శ్రీపాద



**తెలుగుజాతి అంటే శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారికి ప్రాణం. చివరి రోజుల్లో ఆయనకు పక్షవాతం వస్తే "నా రచనలను కూడా సాపుప్రతి రాసి జాతికి సమర్పించుకోలేని దుస్థితి" అని బాధపడ్డారు. తెలుగుజాతిని అభివృద్ధిపథంలో నడపడానికే రచనలు చేశారు. భాషగురించి అనేక విషయాలు చర్చించడానికి ఆయన గిడుగువారిని కలుసుకోవడానికి పర్లాకిమిడి వెళ్ళారు. అప్పటికే అక్కడి పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. పర్లాకిమిడి, మరికొన్ని తెలుగు గ్రామాలు కొత్తగా ఏర్పడే ఒరియా రాష్ట్రంలోకి చేరకుండా తెలుగు దేశంలోనే ఉండేందుకు గిడుగు పర్లాకిమిడి రాజావారితో కూడా విభేదించారు. రాజా గిడుగువారిని చాలా ఇబ్బంది పెట్టసాగారు. దాంతో గిడుగు తీవ్ర నిరాశకు గురయ్యారు. పర్లాకిమిడి నుంచి వెళ్ళిపోవాలి! ఎక్కడికి? అని రామమూర్తిగారు ఆలోచిస్తున్న రోజుల్లో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు పర్లాకిమిడి వెళ్ళి రామమూర్తి పంతులుగారితో 36 గంటలు గడిపారు. ఆయన 10 డిసెంబర్ 1935 ప్రబుద్ధాంధ్రలో రాసుకున్నారిలా –**

నవంబరు యిరవై మూడోతేదీ, శనివారం, సాయంత్రం రమారమి యెనిమిది గంటలవేళ, పర్లాకిమిడిలో నేను, రావుసాహెబు శ్రీ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారి యింటికి వెళ్ళాను. ఇరవైఅయిదోతేదీ, సోమవారం, ఉదయం, అలాగే యెనిమిది గంటలవేళ మళ్ళీ అక్కణ్ణుంచి బయలుదేరాను.

ఈ 36 గంటలకూ నేను వెలకట్టలేను. నా జీవితంలో, యింత వరకూ, నేనిలాంటి సమయం గడిపి యెరగను. ఇకముందు కూడా గడపబోను.

పంతులుగారి కటాక్షవీక్షణం నామీద ప్రసరించినంతసేపూ యేదో అపూర్వ శక్తి వొకటి నాలో జాగరితం అవుతూ వున్నట్టు తోచింది. తెలుగు భాషను గురించిన సమ్యగ్జ్ఞానం నా మెదటిలో సంచితం అవుతూ వున్నట్టు కూడా అనిపించింది.

ఆంధ్రదేశానికి నూత్న సందేశం వెలువడ్డ ఆ గదిలో కూచుని ఉపదేశం చేస్తూ ఉండగా పంతులుగారి దివ్య దర్శనం చేసుకున్నాను. నా జన్మసఫలం అయింది.

నేను వెళ్ళేటప్పటికి, పంతులుగారు టేబిలుముందు కూచుని ఫలహారం చేస్తున్నారు. 'రాజమండ్రినుంచి ఎవరో వచ్చా'రని మాతృశ్రీ అన్నపూర్ణమ్మ గారు మనవి చెయ్యగా వారు, వెనక్కి తిరిగి చూశారు. వెంటనే నేను నమస్కారం చెయ్యగా అందుకున్నారు గాని నన్నానవాలు కట్టలేకపోయారు.

రాజమహేంద్రవరంలో వారికి సన్మానం జరిగాక మళ్ళీ నేనిదే వారి దర్శనం చెయ్యడం.

ఇది యిలాగే జరుగుతుందని నేను చేతిలోనే వుంచుకుని వున్నకార్డు అందించాను. వెంటనే వారు, దభీమని లేచి "అలాగా? చాలా సంతోషం" అంటూ నా భుజం మీద తట్టి, కొంచెం దూరంలో వున్న కుర్చీ తెచ్చి వేసి కూచోమన్నారు. నేనే అది తెచ్చుకోవాలని ప్రయత్నించాను గాని ఆ పులిపంజాలో వున్న కుర్చీని నేను స్వాధీన పరచుకోలేక పోయాను.

నన్ను చూశారు. అప్పటిదాకా ఫలహారం చేస్తూ, వూసిపోవడానికి మూలుగుతూ వున్న పంతులుగారు, గ్రాంథికవాదులలో కొమ్ములు తిరిగిన వారి తప్పుడు రచనల ప్రస్తావన ప్రారంభించారు.

అవి గ్రాంథిక వాదుల అపప్రయోగాలే కాదు, అర్థం లేని ఆక్షేపణలే కాదు, కుట్రలేకాదు, కుత్సితాలే కాదు, అశక్తదుర్జపణలే కాదు – అది అఖండ గోదావరి నిండు ప్రవాహం.

ఈ కారణం వల్ల, తరవాత, పదినిమిషాలలో పూర్తి కావలసిన ఫలహారానికి ముప్పావుగంట పట్టింది.

తరవాత నేను భోజనం చేసి వారితో కూడా మేడమీదకి వెళ్ళాను.

ఆ గదిలో ఒకచోట సవర నిఘంటువు చిత్తులు, ఒకచోట తయారులో ఉన్న సాపులు, ఒకచోట ప్రూఫులు, ఒకచోట నాలుగైదు రోజులుగా వచ్చిన తెనుగు పత్రికలు, ఎదటిగూట్లో అరవం, కన్నడం, మరాఠీ, ఇంగ్లీషు, జర్మనీ, ఫ్రెంచి వగైరా భాషల బృహన్నిఘంటువులు...

వాటి మధ్య, శరీరం అంతా చితక్కొట్టబడ్డ వీరాభిమన్యుడులాగ పడివున్న శబ్దరత్నాకరం.

ఆ గదిలో కార్యస్థానపు లక్షణాల కంటే యుద్ధరంగపు లక్షణాలే ఎక్కువగా ఉన్నాయి.

మళ్ళీ కబుర్లు మొదలయినాయి.

బ్రహ్మశ్రీ మారేపల్లి రామచంద్ర కవిగారి ప్రస్తావన వచ్చింది.

వెంటనే లేచి, పంతులుగారు, నా చెయ్యి పట్టుకుని వసారాలోనికి తీసుకువెళ్ళి గడనుంచీ మీద ఉన్న బండెడు తాటాకు పుస్తకాలూ చూపిస్తూ "కవి గారికి విశాఖపట్నం జిల్లావారు షష్టిపూర్తి మహోత్సవం చెయ్యడం బాగానే వుంది. కాని వారి ఘనతకా గౌరవం చాలదు. వారి పేర, యలమంచిలోను బోర్డు యాజమాన్యం కిందగాని, విశాఖపట్నంలో మునిసిపాలిటీ పెత్తనంలోగానీ వొక పుస్తక భాండాగారం స్థాపించి, రిజిస్టర్ చేయించేటట్టయితే నేనీ తాటాకు పుస్తకాలన్నీ ఆ భాండాగారానికిస్తాను. సీతాపతి యింట్లో లేకపోవడం మీరు చూస్తూనే వున్నారు. విశాఖపట్నం వెళ్ళి నేనా మహోత్సవం కళ్ళారా చూడవలసిన వాణ్ణే కాని ఇల్లు కదలలేని స్థితిలో వున్నాను. మీరు వెడుతున్నారు కనక యీ సంగతి మీ మాటలతో మహాసభలో చెప్పండి"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammanudi+November+2017**

* * *